నిప్పులాంటి నిజాల ప్రతిబింబం

నిలువుటద్దం

హైదరాబాద్. | ఎడిటర్:- వై. రమ నాగరాజు | సంపుటి:-32 | సంచిక:-223 | బుధవారం 07-10-2026

పవన్ కల్యాణ్ ఆదేశాలతో ఇంద్రకీలాద్రిపై ప్రధాని మోదీ పేరిట పూజలు

విలేకరులు కావలెను...

సంచలన దినపత్రిక నిలువుటద్దం కు – తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాల వారీగా, మండలాల వారీగా పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9059548848

సీఎం రేవంత్, నటిపై అసభ్య పోస్టులు

- సీఎం రేవంత్, నటి సురేఖావాణిపై అసభ్యకర పోస్ట్
- 'డిగ్‌టీవీ తెలుగు' ప్యారడీ ఎక్స్ ఖాతాపై కేసు
- సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత
- సీఎం ప్రతిష్ఠకు, నటి గౌరవానికి భంగం కలిగించేలా పోస్ట్
- కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు



భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

- ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత సులభతరం చేయాలి
- అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రయోజనం అందించాలి
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ప్రజలకు సంబంధించిన భూ సమస్యలను సుదీర్ఘకాలం పెండింగ్‌లో ఉంచకుండా, - మిగతా 2 లో

కష్టమైన దశ దాటేశారు.. ఎస్ఎల్‌బీసీ పనుల్లో ఇక దూకుడే!

- ఎస్ఎల్‌బీసీ పనుల్లో కీలక ముందడుగు
- క్లిష్టమైన షియర్ జోన్‌ను అధిగమించిన కార్మికులు
- సొరంగం పనులు 79 శాతం పూర్తి
- ఐదు నెలల్లో 700 మీటర్ల తవ్వకాలు
- 2028 జూన్ నాటికి నీటి విడుదల లక్ష్యం

ఎస్ఎల్‌బీసీ సొరంగం పనుల్లో కీలక ముందడుగు పడింది. తవ్వకాలకు తీవ్ర ఆటంకంగా మారిన క్లిష్టమైన భౌగోళిక ప్రాంతాన్ని - మిగతా 2 లో

ఫ్యూచర్ సిటీలో విదేశీ వర్సిటీల క్యాంపస్‌లు

- ప్రత్యేక పాలసీకి తెలంగాణ సర్కార్ ప్లాన్
- అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థల ఏర్పాటుకు తెలంగాణ కీలక చర్యలు
- ఫ్యూచర్ సిటీలో ప్రముఖ విదేశీ యూనివర్సిటీల క్యాంపస్‌లు ఏర్పాటుకు ప్రత్యేక పాలసీ
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశాలు
- అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి
- అవకాశాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచన
- 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్'పైనా సమీక్ష

తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థలను ఏర్పాటు - మిగతా 2 లో

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న "నేహా బోరా"

ఆమె విద్యార్థి రాజకీయ ప్రయాణం ఎందుకు అంత ప్రత్యేకం

29 ఏళ్ల నేహా బోరా ఉత్తరాఖండ్‌కు చెందిన యువ విద్యార్థి నాయకురాలు. ఆమె తండ్రి భారతీయ సైన్యంలో అత్యున్నత హోదాలో (ఆర్మీలో ఉన్నత అధికారిగా) దేశానికి సేవ చేసిన వ్యక్తి. మిలిటరీ నేపథ్యం, నుంచి వచ్చినప్పటికీ సమాజంలోని అసమానతలను, ప్రభుత్వాల వైఫల్యాలను ప్రశ్నించే దృక్పథాన్ని నేహా ఎంచుకున్నారు. ఢిల్లీ యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీలో మాస్టర్స్ పూర్తి చేచేశారు. ప్రస్తుతం జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జీచీఖ)లో థియేటర్ అండ్ పెర్ఫార్మెన్స్ విభాగంలో ూష్త్రణ రీసెర్చ్ స్కాలర్‌గా కొనసాగుతున్నారు. విద్యార్థి దశలోనే థియేటర్ ద్వారా సామాజిక సమస్యలపై గళం ఎత్తిన ఆమెకు, ఒక పొలిటికల్ థియేటర్ గ్రూప్ ద్వారా వామపక్ష ూ×ూూతో పరిచయం ఏర్పడింది. అక్కడి నుంచి విద్యార్థి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఆమె, 2019లో జూూూ వ్యతిరేక ఉద్యమాల్లోనూ క్రియాశీలకంగా పాల్గొన్నారు. దేశాన్ని కుదిపేస్తున్న పేపర్ లీకులు, పరీక్షల పారదర్శకత లోపాలు, తీవ్రమైన నిరుద్యోగం , విద్యా వ్యవస్థ వైఫల్యాలపై ఆమె ప్రభుత్వాన్ని నిలదీశారు. జంతర్ మంతర్ వద్ద ఏకంగా 23 రోజుల పాటు అసాధారణమైన నిరాహార

ముంబైలో ప్రజా నిరసన వెల్లువ.. జ్ఞానేష్ కుమార్ రాజీనామాకు డిమాండ్!

ముంబై శివాజీ పార్క్‌లో జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ భారీ నిరసన చేపట్టారు. ూ×= ప్రక్రియ, ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ వేలాది మంది ఆందోళనలో పాల్గొన్నారు. నిరసనకు వివిధ వర్గాలు, సంస్థలు మద్దతు తెలిపాయి.

జ్ఞానేష్ కుమార్‌పై సుప్రీంకోర్టులో కీలక విచారణ

ఇద్దరు ఎన్నికల కమిషనర్లను కాదని ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని, సస్పెండ్ చేయాలని పిటిషనర్ వాదన. మధ్యంతర ఉత్తర్వులకు ధర్మాసనం నిరాకరణ.. కానీ జజుజ, ఇద్దరు కమిషనర్లు, కేంద్ర న్యాయ శాఖకు నోటీసులు జారీ చేసి వివరణ కోరిన సుప్రీంకోర్టు.ఓట్ల సవరణ పేరుతో జరుగుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియ అమలు తీరు, రాజ్యాంగం గుండెలను బల్లెంతో పొడిచినట్టు ఉందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్, కోట్లాది మంది పౌరుల ఓటు హక్కును తొలగించే ప్రక్రియ రాజ్యాంగ విరుద్ధమని ఇటీవల అక్టోబర్ 2026లో - మిగతా 2 లో

ఓటుకు నోటు కేసులో కీలక మలుపు

సుప్రీంకోర్టులో స్టీఫెన్‌సన్ ఇంప్లీడ్ పిటిషన్

- ఓటుకు నోటు కేసులో సుప్రీంకోర్టును ఆశ్రయించిన మాజీ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్
- ఈ కేసులో తనను ఇంప్లీడ్ చేయాలని పిటిషన్ దాఖలు
- బాధితుడిగా తన వాదనలు వినాలని కోర్టుకు విజ్ఞప్తి
- కేసును కొట్టివేయాలన్న రేవంత్ రెడ్డి పిటిషన్‌పై విచారణ వేళ ఈ పరిణామం
- పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకున్న సుప్రీం, విచారణ వాయిదా - మిగతా 2 లో

పవన్ కల్యాణ్ ఆదేశాలతో ఇంద్రకీలాద్రిపై ప్రధాని మోదీ పేరిట పూజలు

- మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం
- పవన్ కల్యాణ్ ఆదేశాలతో ఎంపీ లింగమనేని రమేశ్ పూజల నిర్వహణ
- అమ్మవారికి విశిష్టమైన ఖడ్గమాల అర్చన జరపనున్న ఎంపీ
- ప్రధానికి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్ష

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంటున్న చారిత్రక సందర్భాన్ని - మిగతా 2 లో

వైద్య రంగంలో ఈ ఏడాది ముగ్గురికి నోబెల్

మెదడు రహస్యాలను ఛేదించిన 'ఆప్టోజెనెటిక్స్

- వైద్యశాస్త్రంలో 2026 నోబెల్ బహుమతి ముగ్గురికి సంయుక్తంగా ప్రకటన
- కార్ల్ డీస్సెరొత్, పీటర్ హెగెమాన్, జార్జ్ నాజెల్‌లను వరించిన పురస్కారం
- ఆప్టోజెనెటిక్స్ అనే టెక్నిక్‌ను అభివృద్ధి చేసినందుకు ఈ గౌరవం
- కాంతిని ఉపయోగించి మెదడులోని నరాల కణాలను నియంత్రించడం దీని ప్రత్యేకత
- జ్ఞాపకాలు, భావోద్వేగాలను అర్థం చేసుకోవడంలో ఈ ఆవిష్కరణ ఒక మైలురాయి

ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన నోబెల్ పురస్కారాల ప్రకటన ప్రారంభమైంది. 2026 సంవత్సరానికి గాను వైద్యశాస్త్రంలో (ఫిజియాలజీ/మెడిసిన్) ముగ్గురు శాస్త్రవేత్తలు సంయుక్తంగా ఈ అత్యున్నత పురస్కారానికి ఎంపికయ్యారు. అమెరికాకు చెందిన కార్ల్ డీస్సెరొత్ (స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ), జర్మనీకి చెందిన పీటర్ హెగెమాన్ (హంబోల్ట్ యూనివర్సిటీ), జార్జ్ నాజెల్ (వుర్జ్‌బర్గ్ యూనివర్సిటీ) ఈ గౌరవాన్ని దక్కించుకున్నారు. 'కాంతి ఆధారిత అయాన్ చానెళ్లు, ఆప్టోజెనెటిక్స్'పై వారు చేసిన అద్భుతమైన ఆవిష్కరణలకు గాను నోబెల్ కమిటీ వారిని ఎంపిక చేసినట్లు సోమవారం ప్రకటించింది. ఈ ఆవిష్కరణ న్యూరోసైన్స్ (నాడీశాస్త్రం) రంగంలో

వివేకా హత్య, లిక్కర్ స్కామ్‌పై సమాధానం చెప్పే ధైర్యం ఉందా?

- ప్రొద్దుటూరులో రూ.30,156 కోట్లతో 'అమరజీవి జలధార' పథకం
- ప్రారంభించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- 90 లక్షల కుటుంబాలకు కుళాయిల ద్వారా సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం
- రాయలసీమను హార్టికల్చర్, ఏరోస్పేస్, గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుస్తామని హామీ
- వివేకా హత్య, లిక్కర్ స్కామ్, ఇసుక కుంభకోణాలపై గొడ్డలి పార్టీ అధినేత సమాధానం చెప్పాలని డిమాండ్ - మిగతా 2 లో

నిప్పులాంటి నిజాల ప్రతిబింబం
నిలువుటద్దం
బుధవారం 07-10-2026

మాతా, శిశు రక్షణకే ప్రభుత్వ ప్రాధాన్యం

సంగారెడ్డి డీడబ్ల్యూఓ లలితా కుమారి

జోగిపేటలో 9వ జాతీయ పోషణ మాసోత్సవం

జోగిపేట, నిలువుటద్దం : పోషకాహార లోపం వల్ల మహిళలు, పిల్లల ఆరోగ్యం, ఎదుగుదల, అభ్యాసం, ఉత్పాదకతపై జీవితాంతం ప్రభావం చూపుతుందని డీడబ్ల్యూఓ లలితా కుమారి అన్నారు. జోగిపేటలో మంగళవారం 9వ పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి మధులత అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ 9వ పోషణ మాసోత్సవం అంగన్‌వాడీ కేంద్రాల ప్రాధాన్యాన్ని తెలియజేస్తుందన్నారు. ప్రతి సెప్టెంబర్‌లో నిర్వహించే జాతీయ పోషణ మాసోత్సవం.. గర్భిణులు, బాలింతలు, పిల్లలు, కిశోరులు, వారి కుటుంబాల్లో పోషకాహారం, ఆరోగ్యం, సంరక్షణకు సంబంధించిన కీలక అలవాట్లపై అవగాహన పెంచేందుకు ప్రజలను భాగస్వాములను చేసే ప్రత్యేక వేదికయని గర్భిణులు, బాలింతలకు సమతుల, ప్రొటీన్లు సమృద్ధిగా ఉండే ఆహారం అవసరంపై అవగాహన కల్పిస్తుందన్నారు. గత పోషణ మాస కార్యక్రమాల ద్వారా మాతృ పోషణ, శిశువులు, చిన్నారుల ఆహార పద్ధతులు, ఎదుగుదల పర్యవేక్షణ, పరిశుభ్రతపై అవగాహన పెరిగిందన్నారు. ఆరోగ్యకరమైన అలవాట్లలో సానుకూల మార్పు వచ్చిందన్నారు. ఈ సమస్యపై సమన్వయంతో పోరాడేందుకు కేంద్ర ప్రభుత్వం 2018 మార్చిలో పోషణ్ అభియాన్‌ను ప్రారంభించిందన్నారు. జోగిపేట మున్సిపల్ చైర్మన్ ఎస్.కృష్ణారెడ్డి మాట్లాడుతూ మాతా శిశు రక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పిల్లల్లో పౌష్టికాహర లోపంను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల చిట్టిబాబు ముదిరాజ్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లోని పిల్లలకు కూడా అవసరమైన సంరక్షణ, సాయం అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలు ప్రపంచంలోనే అతిపెద్ద శిశు సంరక్షణ వ్యవస్థగా నిలిచాయన్నారు. రాష్ట్ర స్థాయిలో అభివృద్ధి పనుల్లో పోటీ పడుతున్న నియోజకవర్గం అందోలు అని చెప్పవచ్చునని, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సి.దామోదర రాజనర్సింహ నేతృత్వంలో రెండు వేలకు పైగా కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. త్వరలోనే అందోలులో ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయ భవనం పూర్తి కాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ మధులత, మెప్మా టీఎంసీ బిక్షపతి, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలుడి మిస్సింగ్ కేసు సుఖాంతం

కంది, నిలువుటద్దం ,అక్టోబర్ 6: సంగారెడ్డి జిల్లా కంది మండలం కోయగుండు తండాకు చెందిన 15 ఏళ్ల బాలుడు ప్రదీప్ రాజ్ మిస్సింగ్ కేసు సుఖాంతమైంది. ఈ నెల 21న పాఠశాలకు వెళ్లే క్రమంలో అదృశ్యమైన బాలుడిని పోలీసులు 15 రోజుల పాటు గాలించి హైదరాబాద్‌లో గుర్తించారు. సంగారెడ్డిలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ప్రదీప్ రాజ్ అదృశ్యమైన విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ పంకజ్ కేసును ప్రత్యేకంగా పర్యవేక్షించారు. పోలీసులు సాంకేతిక ఆధారాలను విశ్లేషిస్తూ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గాలింపు చేపట్టారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని భరత్‌నగర్ రైల్వే స్టేషన్ వద్ద బాలుడి ఆచూకీ లభించింది. తల్లిదండ్రులు మందలించడంతో మనస్తాపానికి గురై ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు బాలుడు పోలీసులకు తెలిపినట్లు సమాచారం. 15 రోజుల అనంతరం కుమారుడి ఆచూకీ లభించడంతో తల్లిదండ్రులు ఊపిరిపీల్చుకున్నారు. కేసు ఛేదనలో కీలకంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

చౌటకూర్ మండల నూతన ఎంపీఓగా రాజ్‌కుమార్ బాధ్యతల స్వీకరణ

చౌటకూర్ , అక్టోబర్ 06 నిలువుటద్దం : మండల పంచాయతీ అధికారిగా ఎంపీఓ కేరాజ్‌కుమార్ మంగళవారం విధుల్లో చేరారు. చౌటకూర్ మండలంలో ఎంపీఓగా పనిచేసిన అధికారి గుమ్మడిదల మండలానికి బదిలీ కావడంతో, ఆయన స్థానంలో జరాసంఘం మండలంలో పనిచేసిన కే. రాజ్‌కుమార్‌ను చౌటకూర్ మండలానికి నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీఓ రాజ్‌కుమార్‌ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ కే. శంకర్, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. మండలంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధి, పరిపాలనా కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు బషీర్, మల్లేశం, వేణుగోపాల్, నర్సింలు, సందీప్, అశోక్, కృష్ణ, రంజిత్, మల్లేష్, సిద్ధమ్మ, పావని, అలేఖ్య, కృష్ణవేణి, శూలామతి, అఖిలతో పాటు మండల కార్యాలయ సిబ్బంది శైలజ, వహీద్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు రూ 1.90 కోట్లు.

ప్రజా సమస్యలపై గుమ్మడిదల సర్వసభ్య సమావేశంలో చర్చ.

సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పైపులైన్, వీధి దీపాలపై చర్చ.

ప్లాస్టిక్ నిషేధించడానికి తీర్మానం.

బొంతపల్లి పరిశ్రమల నుండి వెదజల్లుతున్న కాలుష్యంపై పిసిబి కి ఫిర్యాదు.

బొల్లారం, నిలువుటద్దం అక్టోబర్ 5 : గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన తో పాటు వివిధ అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ 1.90 కోట్ల విలువైన పనులపై సర్వసభ్య సమావేశంలో చర్చించి తీర్మానించారు. మంగళవారం నాడు గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో కమిషనర్ దశరథ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ చిన్న పాపని. కుమార్ గౌడ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని వార్డు కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులతో కలిసి నిర్వహించారు. సమావేశంలో వార్డుల వారీగా ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై మున్సిపల్ అభివృద్ధికి అవసరమైన పనులపై వార్డు కౌన్సిలర్లతో చర్చించారు. అవసరమైన విద్యుత్ స్తంభాలు, పారిశుద్ధ్య కార్మికులకు రావలసిన సామగ్రి, చెత్త సేకరణకు సంబంధించిన ఏర్పాట్లు, పైపులైన్ మరమ్మత్తులు, కొత్త మోటార్లు కొనుగోలు తదితర అంశాలపై చర్చ జరిగింది. మున్సిపల్ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులతో పాటు వివిధ అభివృద్ధి నిధులను వినియోగించి అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచాలని సమావేశంలో నిర్ణయించారు. వార్డుల్లో అత్యవసరంగా చేపట్టాల్సిన పనులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని చైర్మన్ కుమార్ గౌడ్ అధికారులను సూచించారు. బొంతపల్లి పారిశ్రామిక వాడలోని వివిధ పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యం దాని ప్రభావం వలన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పిసిబి మెంబర్ సెక్రటరీకి ఫిర్యాదు చేయాలని కౌన్సిలర్లు సమావేశంలో తెలియపరిచారు. ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని అధికారులు నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని అధికారులను కౌన్సిలర్లు కోరారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని క్యాన్సర్ వంటి వ్యాధులను నివారణకు ప్లాస్టిక్ నియంత్రణపై అవగాహన కల్పించాలని ముకుమ్మడిగా ప్లాస్టిక్ నిషేధించాలని నిర్ణయించారు.

రైతు భరోసా పై చైర్మన్ కుమార్ గౌడ్ ఆవేదన.

రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న రైతు భరోసా ఆశించనంత విధంగా అమలు కావడం లేదని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్న పాపని. కుమార్ గౌడ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 15 కోట్ల నిధుల పనులకు కాంట్రాక్టర్లు ముందుకు రావాలి. రాష్ట్ర ప్రభుత్వం నుండి మున్సిపాలిటీకి మంజూరైన 15 కోట్ల నిధులతో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులకు కాంట్రాక్టర్ల ముందుకు రావాలని ఆయన కోరారు. పనులు చేపట్టుటకు కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో పలు అభివృద్ధి పనులు ఆలస్యం అవుతున్నాయని ఆయన తెలిపారు. మంజూరి అయిన నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కాంట్రాక్టర్లను సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల. సంధ్యా గోవర్ధన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వివేకా హత్య, లిక్కర్ స్కామ్‌పై సమాధానం చెప్పే ధైర్యం ఉందా?

మొదటిపేజీ తరువాయి – ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, ముఖ్యంగా రాయలసీమ దశ, దిశ మార్చడమే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రొద్దుటూరులో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర గ్రామీణాభివృద్ధికి ఇక్కడి నుంచే పొద్దుపొడుపు అవుతుందని అన్నారు. ఈ సభ వేదికగా రూ.30,156 కోట్ల భారీ బడ్జెట్‌తో ప్రతిష్ఠాత్మక 'అమరజీవి జలధార' (జల్ జీవన్ మిషన్ 2.0) పథకానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి శ్రీకారం చుట్టారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 90 లక్షల కుటుంబాలకు ఇంటింటికీ కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తూ, పలు కీలక అంశాలపై ప్రతిపక్ష నేతకు సవాల్ విసిరారు.

గ్రామీణ తాగునీటి కష్టాలకు 'అమరజీవి జలధార'తో చెక్

సభలో చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రజల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ఈ రోజు ప్రొద్దుటూరులో ఈ బృహత్కార్యక్రమాన్ని ప్రారంభించాం. తెలుగు జాతి కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారి స్ఫూర్తితో ఈ పథకానికి 'అమరజీవి జలధార' అని పేరు పెట్టాం. నీళ్లు తాగిన ప్రతిసారీ ఆయన త్యాగం గుర్తుకురావాలి. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 3 కోట్ల 30 లక్షల మంది ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. మహిళల నీటి కష్టాలు తీరడంతో పాటు వారి శ్రమ, సమయం, ఖర్చు ఆదా అవుతాయి" అని వివరించారు. గత ప్రభుత్వం కేంద్రం నిధులను సద్వినియోగం చేసుకోలేకపోయిందని, ఇతర రాష్ట్రాలు వేల కోట్లు వినియోగించుకుంటే, గొడ్డలి పార్టీ కేవలం రూ.2,600 కోట్లు మాత్రమే ఖర్చు చేసి రాష్ట్రానికి అన్యాయం చేసిందని ఆయన ఆరోపించారు.

రాయలసీమ దశ మార్చేస్తాం.. రత్నాల సీమగా తీర్చిదిద్దుతాం

రాయలసీమ అభివృద్ధిపై తనకున్న దార్శనికతను వివరిస్తూ, "ఒకప్పుడు కరువు సీమ, రాళ్ల సీమగా పిలిచిన ఈ ప్రాంతాన్ని రత్నాల సీమగా, దేశంలోనే అగ్రగామిగా నిలబెడతాం. మదనపల్లెలో లక్ష కోట్ల రూపాయలతో ప్రపంచానికి ఒక హార్టికల్చర్ హబ్‌గా తయారు చేసే కార్యక్రమానికి ఇప్పటికే శ్రీకారం చుట్టాం. రెండేళ్లలో రూ.24,000 కోట్లు ఖర్చు చేశాం. గొడ్డలి పార్టీ ఐదేళ్లలో ఖర్చు చేసింది కేవలం రూ.2,500 కోట్లు మాత్రమే. తేడా మీరే గమనించండి" అని అన్నారు. "రాయలసీమలో కేవలం హార్టికల్చర్ మాత్రమే కాదు, రాబోయే రెండేళ్లలో నెలకు రెండు శాటిలైట్లను ఇక్కడి నుంచే ప్రయోగించేలా స్పేస్ టెక్నాలజీ, పుట్టపర్తి నుంచి శత్రుదేశాల గుండెల్లో వణుకు పుట్టించే ఐదో తరం ఫైటర్ జెట్‌లను తయారు చేసే ఏరోస్పేస్, డ్రోన్ సిటీ, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, స్టీల్, సిమెంట్, గ్రీన్ ఎనర్జీ వంటి ఎన్నో పరిశ్రమలు రానున్నాయి. ఒకప్పుడు స్వర్ణగిరిగా పిలిపించుకున్న జొన్నగిరిలో మళ్లీ బంగారు గనులు వచ్చాయి. రాయలసీమ సత్తా ఇది. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలుగా అభివృద్ధి చెందుతాయి. బుల్లెట్ రైళ్లు, రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ తయారీ పరిశ్రమ కూడా ఇక్కడికే వస్తుంది. ఈ ప్రాంత యువత బుల్లెట్‌లా దూసుకుపోవాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

పవన్ కల్యాణ్ నాయకత్వంలో పల్లెల ప్రగతి

కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పనితీరును చంద్రబాబు ప్రశంసించారు. "నా మిత్రుడు పవన్ కల్యాణ్ గ్రామీణాభివృద్ధికి కొత్త రూటు వేశారు. మరెక్కడా లేని విధంగా పవన్ కల్యాణ్ రికార్డు స్థాయిలో ఒకేరోజు 13,326 గ్రామాల్లో గ్రామసభలు పెట్టించారు. ఆయన నాయకత్వంలో రెండున్నర దశాబ్దాల తర్వాత 10 వేల మందికి పైగా ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాం. పంచాయతీలకు రూ.4,136 కోట్ల నిధులు విడుదల చేయించాం. లక్షకు పైగా పంట కుంటలు, గోకులాలు ఏర్పాటు చేశారు. ఆయన నేతృత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కోసం ఐదేళ్లలో రూ.1.30 లక్షల కోట్లు ఖర్చు చేయబోతున్నాం" అని ప్రకటించారు.

గొడ్డలి పార్టీకి సూటి ప్రశ్నలు.. ధైర్యం ఉంటే సమాధానం చెప్పాలి

ఈ క్రమంలో గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్వరంతో విరుచుకుపడ్డారు. "ఈ కడప గడ్డ, ప్రొద్దుటూరు నుంచే సవాల్ విసురుతున్నా. వివేకానంద రెడ్డి హత్య కేసులో వాస్తవాలు బయటకు వచ్చాయి. అంతిమ లబ్ధిదారు ఎవరో తేలిపోయింది. రూ.40 కోట్ల సుపారీ గుట్టు విప్పింది. దీనిపై సమాధానం చెప్పే ధైర్యం ఉందా? లిక్కర్ స్కామ్‌లో వేల కోట్లు దోచిన అంతిమ లబ్ధిదారు కూడా నువ్వేనని అన్ని వేళ్లూ నీ వైపే చూపిస్తున్నాయి. సమాధానం చెప్పగలవా?" అని నిలదీశారు. "ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షల్లో అక్రమాలు చేసి యువత జీవితాలతో ఆడుకున్నారు. ఇసుకను దోచుకున్నారు. మేము అధికారంలోకి వచ్చాక ఉచిత ఇసుక విధానం తెచ్చాం. మద్యం ధరల విషయంలోనూ పారదర్శకంగా ఉన్నాం. కానీ, వాళ్లు నేరాలు చేసి, ఆ నెపాన్ని ఎదుటివారిపై రుద్దడమే పనిగా పెట్టుకున్నారు. అదే వారి డీఎన్ఏ. వారికి అభివృద్ధి సిద్ధాంతం కాదు, కుట్రలు, హింసా రాజకీయాలే వారి సిద్ధాంతం" అని దుయ్యబట్టారు.

ప్రొద్దుటూరుకు వరాలు.. స్థానిక సమస్యలకు పరిష్కారం

స్థానిక ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి కోరిక మేరకు ప్రొద్దుటూరు అభివృద్ధికి పలు వరాలు ప్రకటించారు. డ్రైనేజీల నిర్మాణం కోసం రూ.35 కోట్లు, కొర్రపాడు రోడ్డు విస్తరణకు రూ.8 కోట్లు తక్షణమే మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ మార్కెట్ రీమోడలింగ్ పనులను త్వరలోనే పరిష్కరిస్తామని, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కాలేజీల భవన నిర్మాణాలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రాజోలి, అలగనూరు రిజర్వాయర్ల పనులను కూడా పూర్తి చేసి సాగునీటి సమస్యను తీరుస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

ట్రిపుల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధి పరుగులు

చివరగా, ప్రజల మద్దతును కోరుతూ, "కేంద్రంలో మోడీ గారి నాయకత్వంలో, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి పాలనతో డబుల్ ఇంజన్ సర్కార్ బుల్లెట్ వేగంతో దూసుకెళ్తోంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కూటమి అభ్యర్థులను గెలిపిస్తే, ట్రిపుల్ ఇంజన్ సర్కార్ వస్తుంది. అప్పుడు అభివృద్ధి మరింత వేగవంతం అవుతుంది. కుట్ర రాజకీయాలను తిప్పికొట్టి, అభివృద్ధికి పట్టం కట్టండి," అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సభకు హాజరైన ప్రజల ఉత్సాహాన్ని చూసి, వారికి ధన్యవాదాలు తెలుపుతూ, "భారత్ మాతా కీ జై, తెలుగు తల్లికి జై" నినాదాలతో తన ప్రసంగాన్ని ముగించారు.

భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

మొదటిపేజీ తరువాయి – ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి ప్రాధాన్యత క్రమంలో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నిర్మల్ జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా సమావేశానికి రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్‌కుమార్, రెవెన్యూ శాఖ (రిజిస్ట్రేషన్లు, స్టాంపులు) ప్రత్యేక కార్యదర్శి రాజీవ్‌గాంధీ హనుమంతు, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్ లతో కలిసి హాజరై

ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్,

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు, మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, ఉమ్మడి జిల్లా అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, ఖానాపూర్, ముధోల్, బోథ్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, పవార్ రామారావు పటేల్, అనిల్ జాదవ్, కోవ లక్ష్మి, రెవెన్యూ, గృహ నిర్మాణ, అటవీ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా స్థాయి అధికారులతో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు, ప్రజలకు సంబంధించిన సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, భూ సంబంధిత అంశాలు, గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ భూములకు సంబంధించిన రికార్డులలో పారదర్శకత, ఖచ్చితత్వం ఉండేలా చూడాలని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వీలైనంత మేరకు సేవలను సులభతరం చేయాలని తెలిపారు. రెవెన్యూ శాఖకు సంబంధించి జిల్లాలో కొనసాగుతున్న భూ పరిపాలన, భూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారం, భూ సంబంధిత దరఖాస్తుల స్వీకరణ--పరిష్కారం, రిజిస్ట్రేషన్లు, స్టాంపులు, భూ రికార్డుల నవీకరణ తదితర అంశాలపై సమీక్షించారు. రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలు, పెండింగ్ సమస్యలు, ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరు, క్షేత్రస్థాయి పురోగతిపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ వివాదాలు, రికార్డులలో మార్పులు, హక్కుల నమోదు, ఇతర రెవెన్యూ సంబంధిత అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత వేగంగా, పారదర్శకంగా, జవాబుదారీతనంతో అందేలా చర్యలు చేపట్టాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలని, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి నిబంధనల ప్రకారం నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారుల ఎంపిక, గృహాల మంజూరు, నిర్మాణ ప్రారంభం, వివిధ దశలలో ఉన్న ఇండ్ల సంఖ్య, నిర్మాణాలు పూర్తి కాని కారణాలు, పెండింగ్‌లో ఉన్న గృహాల నిర్మాణాన్ని వేగవంతం చేయడానికి తీసుకుంటున్న చర్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రయోజనం అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని, ఇప్పటికే మంజూరైన గృహాల నిర్మాణాలను వేగవంతం చేయాలని, నిర్మాణాలు ప్రారంభం కాని ఇండ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గృహ నిర్మాణాల పురోగతిని గ్రామ, మండల స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని, లబ్ధిదారులకు అవసరమైన మార్గదర్శకత్వం, శాఖల మధ్య సమన్వయం అందించాలని సూచించారు. నిర్మాణాలు వివిధ దశలలో నిలిచిపోయిన చోట సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గృహ నిర్మాణానికి సంబంధించి లబ్ధిదారులకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా జరిగేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాల వారీగా భూ సమస్యల పరిష్కారం, రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారం, ప్రభుత్వ గృహ నిర్మాణాల పురోగతి, పెండింగ్ పనులు, ప్రజలకు అందుతున్న సేవలు తదితర అంశాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి జిల్లాలో ప్రజలకు సంబంధించిన ప్రధాన సమస్యలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని, ముఖ్యంగా పేదలు, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చూడాలని సూచించారు. రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలతో పాటు అవసరమైన చోట అటవీ, పంచాయతీరాజ్, మున్సిపల్ తదితర శాఖల మధ్య సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించేలా ప్రతి శాఖకు స్పష్టమైన కార్యాచరణ ఉండాలని, పెండింగ్‌లో ఉన్న పనులు, దరఖాస్తులు, నిర్మాణాలను గుర్తించి పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ నిర్మాణ పథకాలు అర్హులైన పేద కుటుంబాలకు భరోసా కల్పించే విధంగా అమలవుతున్నందున, లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని తెలిపారు. అంతకుముందు నిర్మల్ జిల్లాలోని బాసర ప్రాంతంలో గోదావరి పుష్కరాలకు సంబంధించి రహదారుల అభివృద్ధి పనులు, లోకేశ్వరం మండల కేంద్రం, దస్తురాబాద్ మండలం గొడిసెరాల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫ్యూచర్ సిటీలో విదేశీ వర్సిటీల క్యాంపస్‌లు

మొదటిపేజీ తరువాయి – చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోంది. ఫ్యూచర్ సిటీలో ప్రముఖ విదేశీ యూనివర్సిటీల క్యాంపస్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక పాలసీ రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. తెలంగాణను అంతర్జాతీయ విద్యా కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. ఇప్పటికే యూనివర్సిటీ ఆఫ్ లండన్, యూనివర్సిటీ ఆఫ్ బర్మింగ్‌హామ్‌తో పాటు మరో నాలుగు అంతర్జాతీయ యూనివర్సిటీలు ఫ్యూచర్ సిటీలో క్యాంపస్‌లు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపినట్లు అధికారులు సీఎస్‌కు తెలిపారు. విదేశీ వర్సిటీలను ఆహ్వానించడం, అవసరమైన మౌలిక వసతులు కల్పించడం, పెట్టుబడులకు అవకాశం కల్పించడం, అనుమతులు సులభతరం చేయడం, విద్యా కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలను పాలసీలో చేర్చాలని

సంజయ్ జాజు సూచించారు. తెలంగాణ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతిపాదిత వర్సిటీల ప్రతినిధులతో చర్చలు జరిపి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ నాటికి ఈ ప్రణాళిక సిద్ధంగా ఉండాలని సూచించారు. ఇదే సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్మిస్తున్న 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్'పైనా సమీక్షించారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో దశలవారీగా ఈ పాఠశాలలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2027 డిసెంబర్ నాటికి 67 పాఠశాలలను పూర్తి చేయాలని, 2028 జూన్ నాటికి ఈ సంఖ్యను 87కి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఒక్కో పాఠశాలను సుమారు 26 ఎకరాల్లో నిర్మించనున్నారు. క్రీడా మైదానాలు, హాస్టళ్లు, సిబ్బంది క్వార్టర్లు, ఆధునిక వంటశాలలు, డిజిటల్ తరగతి గదుల వంటి సదుపాయాలు కల్పించనున్నారు. నిర్మాణ పనులను క్రమం తప్పకుండా సమీక్షించి, నాణ్యతతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు.

చందానగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాలు?

హెచ్ఎండీఏ స్థలంలోనే వీధి వ్యాపారాలు.. బోర్డు ఉన్నా పట్టించుకోని వైనం

చందానగర్: నిలువుటద్దం అక్టోబర్ 06; గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని సెరిలింగంపల్లి జోన్‌లో ఉన్న చందానగర్‌లో హెచ్ఎండీఏకు సంబంధించిన స్థలంలో వీధి వ్యాపారులు, చిరు వ్యాపారులు వ్యాపారాలు నిర్వహిస్తున్నారనే విషయం చర్చనీయాంశంగా మారింది. సంబంధిత శాఖ ఏర్పాటు చేసిన "వ్యాపారాలు నిర్వహించరాదు" అనే సూచిక బోర్డు అక్కడ ఉన్నప్పటికీ, దాని సమీపంలోనే వ్యాపారాలు కొనసాగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వ స్థలాల్లో నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమణలు, వ్యాపార కార్యకలాపాలు జరుగుతున్నాయా అనే అంశంపై సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు, హెచ్ఎండీఏ స్థల పరిరక్షణకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. చందానగర్ వార్డు నంబర్ 110 పరిధిలో ఈ పరిస్థితి

కొనసాగుతున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడంపై స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. కాగా, ఈ ప్రాంతం గతంలో మాజీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి ప్రాతినిధ్యం వహించిన డివిజన్‌గా ఉంది.

క్రీడా సదుపాయాలు మెరుగుపరచండి విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం అందించండి

, జేఎన్టీయూహెచ్ రిజిస్ట్రార్ డా. ఏ. జయలక్ష్మికి విద్యార్థుల వినతి

జిమ్ పరికరాల నుంచి స్విమ్మింగ్ పూల్ వరకు సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి......

కూకట్పల్లి అక్టోబర్ 6 (నిలువుటద్దం): జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జె ఎన్ టి యు హెచ్)లో విద్యార్థులకు మెరుగైన క్రీడా సదుపాయాలు కల్పించాలని కోరుతూ విద్యార్థులు యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. ఏ. జయలక్ష్మికి వినతిపత్రం సమర్పించారు. క్యాంపస్‌లోని ప్రస్తుత క్రీడా మౌలిక సదుపాయాలను మరింత అభివృద్ధి చేసి, విద్యార్థులకు అవసరమైన క్రీడా పరికరాలను అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు. విశ్వవిద్యాలయంలో ఉన్న క్రీడా మౌలిక వసతులను పరిశీలించి, దెబ్బతిన్న పరికరాలకు మరమ్మతులు చేపట్టడంతో పాటు అవసరమైన కొత్త సామగ్రిని సమకూర్చాలని విద్యార్థులు వినతిపత్రంలో పేర్కొన్నారు. ముఖ్యంగా జిమ్ పరికరాల మరమ్మతులు, కొత్త డంబెల్ ర్యాక్స్, వాలీబాల్స్, దెబ్బతిన్న వాలీబాల్ నెట్, ఫ్లడ్‌లైట్ల మరమ్మతులు, బ్యాడ్మింటన్ నెట్, కొత్త క్యారమ్ బోర్డులు, టెన్నికాయిట్ పరికరాలు, క్రికెట్ వికెట్లు, బౌండరీ కోన్స్, టేబుల్ టెన్నిస్ బ్యాట్స్/ప్యాడిల్స్, బాల్స్ అందించాలని విజ్ఞప్తి చేశారు.

స్విమ్మింగ్ పూల్‌ను వెంటనే పునఃప్రారంభించాలి

ప్రస్తుతం మూసివున్న యూనివర్సిటీ స్విమ్మింగ్ పూల్‌ను వీలైనంత త్వరగా పునఃప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. బాలురు, బాలికలకు తగిన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించి, విద్యార్థుల విద్యా షెడ్యూల్‌కు అనుగుణంగా ఉదయం, సాయంత్రం వేళల్లో స్విమ్మింగ్ పూల్ వినియోగానికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థుల వినతికి రిజిస్ట్రార్ సానుకూల స్పందన

విద్యార్థుల వినతిని రిజిస్ట్రార్ డా. ఏ. జయలక్ష్మి సానుకూలంగా స్వీకరించారు. విద్యార్థుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని యూనివర్సిటీలో క్రీడా సదుపాయాలను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు కోరిన క్రీడా పరికరాలు, సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. క్రీడా సదుపాయాల అభివృద్ధి ద్వారా విద్యార్థుల్లో శారీరక దారుఢ్యం, ఆరోగ్యం, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి పెంపొందుతాయని విద్యార్థులు పేర్కొన్నారు. మెరుగైన క్రీడా మౌలిక వసతులు అందుబాటులోకి వస్తే అంతర్ విశ్వవిద్యాలయ స్థాయి పోటీల్లో జేఎన్టీయూహెచ్ విద్యార్థులు మరింతగా ప్రతిభ కనబరిచే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూహెచ్ పీహెచ్‌డీ స్కాలర్ చల్ల రామకృష్ణ రెడ్డి, బీటెక్ విద్యార్థులు జయరాం నాయక్, సాయిరాం, హర్ష, విక్రమ్, నితిన్, విశ్వజిత్, సంపత్, మనోహర్, చందు, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

మీడియా మంథన్ - 2026 సెమినార్, వర్క్ షాప్, ముఖాముఖి ప్రత్యేక కార్యక్రమం

విజ్ఞత, విచక్షణ, నైతికతతోనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మానవాళికి మేలు.

యూట్యూబ్ యుగంలో డిజిటల్ జర్నలిజంపై క్లుప్తంగా విద్యార్థులకు వివరణ.

హైదరాబాద్ నిలువుటద్దం ప్రతినిధి: సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఆచార్య విసి వెల్దండ నిత్యానందరావు, ఆచార్య రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు సహకారంతో జర్నలిజం శాఖ ఆధ్వర్యంలో బాచుపల్లి ప్రాంగణంలోని జీ.వీ సుబ్రహ్మణ్యం సెమినార్ హాల్ పరిపాలనా భవనంలో సోమవారం రోజు మీడియా మంథన్ - 2026 సెమినార్, వర్క్ షాప్, ముఖాముఖి ప్రత్యేక కార్యక్రమం డీన్ ఆచార్య బి. హెచ్. పద్మప్రియ పర్యవేక్షణలో అధ్యాపకులు డా. షేక్ హసీనా, డా. కె. అనిత సమన్వయంతో, జర్నలిజం విద్యార్థులు, పరిశోధకులు, మీడియా రంగంపై ఆసక్తి ఉన్న వారందరూ పాల్గొని విజయవంతం చేశారు. ముఖ్య అతిథులుగా సీనియర్ జర్నలిస్ట్ గుండవజ్జల జ్యోతిర్మయి పరిశోధనల్లో కృత్రిమ మేధ విశ్లేషణ, సీనియర్ జర్నలిస్టు, కంటెంట్ క్రియేటర్ నోముల తిరుమల్ రెడ్డి హాజరై యూట్యూబ్ యుగంలో డిజిటల్ జర్నలిజం గురించి భవిష్యత్తులో జర్నలిజం అభ్యసించే విద్యార్థులకు క్షుణ్ణంగా తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ గుండవజ్జల జ్యోతిర్మయి మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రపంచ వ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో దాని వినియోగంలో విజ్ఞత, విచక్షణ, నైతికత అత్యంత కీలకమని పేర్కొన్నారు. సాంకేతికతను కేవలం అభివృద్ధి కోసం కాకుండా మానవాళి సంక్షేమానికి ఉపయోగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్య, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమలు, జర్నలిజం, పరిపాలన తదితర అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులకు దోహదపడుతోంది. సమాచారాన్ని వేగంగా విశ్లేషించడం, క్లిష్టమైన సమస్యలకు పరిష్కార మార్గాలను సూచించడం, సమయాన్ని ఆదా చేయడం వంటి అనేక ప్రయోజనాలను ఏఐ అందిస్తోంది. అయితే, దీనిని బాధ్యతారహితంగా ఉపయోగిస్తే తప్పుడు సమాచారం, గోప్యతకు భంగం, మానవ విలువలకు విఘాతం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తూ, ఈ నేపథ్యంలో విజ్ఞత, విచక్షణ, నైతికత ఈ మూడు అంశాలను సమన్వయం చేసుకుంటేనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మనిషి మనుగడకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఏఐ అందించే సమాచారాన్ని యథాతథంగా నమ్మకుండా, దాని నిజానిజాలను పరిశీలించే విచక్షణ ప్రతి వినియోగదారుడికి అవసరం అని ముఖ్యంగా జర్నలిజం, విద్య, ప్రజా సమాచార రంగాల్లో ఏ ఐ ద్వారా లభించే సమాచారాన్ని వాస్తవాలతో సరిపోల్చి నిర్ధారించుకోవడం అత్యంత ముఖ్యం అని అదేవిధంగా ఏ ఐ వినియోగంలో నైతికతకు పెద్దపీట వేయాలి. వ్యక్తుల గోప్యతను కాపాడటం, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకుండా ఉండటం, సాంకేతికతను దుర్వినియోగం చేయకుండా చూడటం వంటి అంశాలు ప్రతి ఒక్కరి బాధ్యతగా మారాయని ఏ ఐ మనిషికి ప్రత్యామ్నాయంగా కాకుండా, మనిషి సామర్థ్యాలను మరింత పెంచే సాధనంగా ఉండాలని ఆమె పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని మానవ విలువలతో అనుసంధానం చేసినప్పుడే సమాజానికి నిజమైన ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. భవిష్యత్తులో ఏఐ మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉన్నందున, దాని వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు విద్యా సంస్థలు, ప్రభుత్వాలు, సాంకేతిక నిపుణులు, మీడియా సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు. విజ్ఞతతో సాంకేతికతను అర్థం చేసుకుని, విచక్షణతో దాన్ని వినియోగించి, నైతికతతో దిశానిర్దేశం చేసినప్పుడే ఏఐ మానవాళికి వరంగా మారుతుందని జ్యోతిర్మయి మాట్లాడారు. కంటెంట్ క్రియేటర్ నోముల తిరుమల్ రెడ్డి యూట్యూబ్ యుగంలో డిజిటల్ జర్నలిజంపై అవగాహనా ప్రసంగం మాట్లాడుతూ యూట్యూబ్, సోషల్ మీడియా వంటి డిజిటల్ వేదికలు జర్నలిజం స్వరూపాన్ని వేగంగా మారుస్తున్న నేపథ్యంలో జర్నలిస్టులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని ప్రముఖ జర్నలిస్టు నోముల తిరుమల్ రెడ్డి అన్నారు. మీడియా మంథన్--2026" కార్యక్రమంలో భాగంగా "యూట్యూబ్ యుగంలో డిజిటల్ జర్నలిజం కంటెంట్, పరిధి, ఆదాయ మార్గాలు" అనే అంశంపై విద్యార్థులకు ఆయన ప్రత్యేక గెస్ట్ లెక్చరర్ నిర్వహించారు. దాదాపు 23 సంవత్సరాల జర్నలిజం అనుభవాన్ని కలిగిన తిరుమల్ రెడ్డి, రేడియో జాకీగా తన కెరీర్‌ను ప్రారంభించి ఎలక్ట్రానిక్ మీడియా నుంచి డిజిటల్ మీడియా వరకు సాగిన తన ప్రయాణాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. జీ తెలుగు, సాక్షి, టీవీ9 తదితర ప్రముఖ మీడియా సంస్థల్లో పనిచేసిన అనుభవాలను వివరించారు. డిజిటల్ జర్నలిజంలో కంటెంట్ ఎంపిక, ప్రేక్షకులను ఆకట్టుకునే విధానం, యూట్యూబ్ ద్వారా వార్తలను ప్రజల్లోకి తీసుకెళ్లే పద్ధతులు, సోషల్ మీడియా వేదికల వినియోగం, డిజిటల్ మీడియా ద్వారా ఆదాయ అవకాశాలు వంటి అంశాలపై ఆయన వివరంగా మాట్లాడారు. జర్నలిజం అంటే కేవలం వార్తలను అందించడం మాత్రమే కాదని, ప్రజలకు సరైన సమాచారాన్ని అందించడంతో పాటు సమాజాన్ని అప్రమత్తం చేయడం కూడా జర్నలిస్టుల బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. తిరుమల్ రెడ్డి ప్రసంగానికి విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. డిజిటల్ మీడియా రంగంలో ఎదురవుతున్న అవకాశాలు, సవాళ్లపై ఆయన అందించిన సూచనలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచాయి. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు నోముల తిరుమల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అంతర్జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా అతిధులకు శాలువాతో ఘనంగా సన్మానం చేసి, జర్నలిజం విద్యార్థులు రచించిన అంజిబాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రచురించిన గురు దక్షిణ కవితా సంకలన పుస్తకాన్ని బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిజం అధ్యాపకులు డా. ఎస్ షమీర్, రీసెర్చ్ స్కాలర్ గోపాల్, డా. పి. వెంకటేశ్వరరావు పెద్ద సంఖ్యలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ టవర్స్‌కు వేగం.. ఏడాదిలో పేదల చేతికి తాళాలు

ముందుగా పూర్తిచేసే కాంట్రాక్టర్లకు భారీ ప్రోత్సాహకాలు

5,218 మంది అర్హుల నుంచి లక్కీ డ్రా.. 480 కుటుంబాలకు ఇళ్ల కేటాయింపు

కుత్బుల్లాపూర్‌లో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన........

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 6 (నిలువుటద్దం ప్రతినిధి): పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు వేగం పెంచింది. నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, ఏడాదిలోపే లబ్ధిదారుల చేతికి ఇళ్ల తాళాలు అందించేలా చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహచర మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే కేపీ వివేకానందతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులు, అధికారులు పాల్గొన్నారు. నెల ముందే పూర్తి చేస్తే రూ.45 లక్షలు.. రెండు నెలలు ముందైతే రూ.90 లక్షలు ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలను వేగంగా పూర్తి చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పొంగులేటి తెలిపారు. కాంట్రాక్టర్లకు నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు ఏడాది గడువు నిర్దేశించినట్లు చెప్పారు. అయితే నిర్దేశిత గడువుకంటే ఒక నెల ముందుగానే నిర్మాణం పూర్తి చేస్తే రూ.45 లక్షలు, రెండు నెలలు ముందుగా పూర్తి చేస్తే రూ.90 లక్షల ప్రోత్సాహక బహుమతి అందించేలా నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. నిర్మాణ పనుల్లో వేగంతో పాటు నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ ఉండబోదని మంత్రి స్పష్టం చేశారు. 5,218 మంది అర్హులు.. 480 కుటుంబాలకు ఇళ్ల కేటాయింపు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 7,000 మందికి పైగా దరఖాస్తులు అందాయని మంత్రి తెలిపారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం 5,218 మంది అర్హులుగా తేలినట్లు చెప్పారు. అర్హులైన వారిలో లబ్ధిదారుల ఎంపికను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించేందుకు బహిరంగ లక్కీ డ్రా చేపట్టి 480 మంది లబ్ధిదారులను తుది జాబితాలో ఎంపిక చేసినట్లు వెల్లడించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఆన్‌లైన్ విధానంలో పారదర్శకంగా నిర్వహించామని, ఎవరికి ఏ విధంగా ఇల్లు మంజూరైందనే వివరాలను వారికి తెలియజేయడంతో పాటు సంబంధిత ధ్రువపత్రాలను కూడా అందజేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఇదే చివరి విడత కాదు.. మరో మూడు విడతల్లోనూ ఇళ్ల నిర్మాణం ప్రస్తుతం 480 కుటుంబాలకు ఇళ్లు కేటాయించడంతో కార్యక్రమం ముగిసిపోదని మంత్రి స్పష్టం చేశారు. మరో మూడు విడతల్లోనూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ప్రస్తుతం సుమారు 7.5 ఎకరాల స్థలం అందుబాటులో ఉందని, దీనితో పాటు నియోజకవర్గంలోని ఇతర ప్రభుత్వ, హౌసింగ్ శాఖ భూములను గుర్తించి పేదల కోసం మరిన్ని ఇళ్లను నిర్మించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. ఇందుకు సంబంధించి హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినట్లు మంత్రి వెల్లడించారు.

మీ కళ్ల ముందే.. మీ ఇల్లు నిర్మించాలి

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని మంత్రి పొంగులేటి అన్నారు. లబ్ధిదారులు కూడా తమ ఇళ్ల నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. "మీ కళ్ల ముందే మీ ఇల్లు నిర్మించబడాలి.. నాణ్యతతో కూడిన ఇంటిని సొంతం చేసుకున్నామనే తృప్తి, ఆనందం మీకు కలగాలి" అనేదే ఇందిరమ్మ ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. పేదల చిన్న చిన్న కోరికలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం ఆ దిశగా చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి అన్నారు.

హామీ కాదు.. చేతల్లో చూపిస్తున్నాం

పేదవాడి సొంతింటి కలను కేవలం ఎన్నికల హామీగా మిగిల్చకుండా కార్యరూపంలోకి తీసుకువస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలను వేగంగా, పారదర్శకంగా, నాణ్యతతో పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ శాఖ కార్యదర్శి వీపీ గౌతమ్, కలెక్టర్ మను చౌదరి తదితరులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై పలువురు లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కార్యకర్తను పరామర్శించిన నీలం మధు

యాభై వేల రూపాయలు ఆర్థిక సహాయం..

పటాన్చెరు , నిలువుటద్దం ప్రతినిధి: రోడ్డు ప్రమాదంలో గాయపడి సనత్ నగర్ ఈఎస్ఐ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బొల్లారం డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను నీలం మధు ముదిరాజ్ మంగళవారం పరామర్శించారు. ఆయనకు సంబంధించిన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని అత్యుత్తమ చికిత్స అందించాలని వైద్యులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తక్షణ సహాయం కింద యాభై వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. బాధితుడి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి!

కేపీహెచ్‌బీ రోడ్ నంబర్ 1, 5లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పర్యటన.....

పైప్‌లైన్ సామర్థ్యం పెంచి.. అదనపు ఏర్పాట్లు చేపట్టాలని వాటర్ వర్క్స్ అధికారులకు ఆదేశం......

కూకట్‌పల్లి, అక్టోబర్ 6 (నిలువుటద్దం ప్రతినిధి): కేపీహెచ్‌బీ డివిజన్‌లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశించారు. సోమవారం కేపీహెచ్‌బీ డివిజన్‌లోని రోడ్ నంబర్ 1, రోడ్ నంబర్ 5 ప్రాంతాల్లో ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానికంగా నెలకొన్న తాగునీటి సమస్యను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో, సమస్య తీవ్రతను తెలుసుకునేందుకు ఆయన స్వయంగా ఆయా ప్రాంతాలను సందర్శించారు. స్థానికులతో మాట్లాడి నీటి సరఫరా పరిస్థితి, ఎదురవుతున్న ఇబ్బందులు, ప్రస్తుత పైప్‌లైన్ సామర్థ్యం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న వాటర్ పైప్‌లైన్ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో అదనపు పైప్‌లైన్లు, ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. నీటి సమస్యను తాత్కాలికంగా కాకుండా శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించాలి అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించి స్థానికులకు నిరంతరాయంగా తాగునీటి సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని వాటర్ వర్క్స్ అధికారులకు సూచించారు. భవిష్యత్తులో కూడా కేపీహెచ్‌బీ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు పునరావృతం కాకుండా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పెరుగుతున్న జనాభా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేయాలని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి ప్రజలకు ఇబ్బందులు కలగకముందే పరిష్కార మార్గాలను రూపొందించాలని సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో పనిచేసి తాగునీటి సమస్యకు త్వరితగతిన పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. ఈ పర్యటనలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, పాతూరి గౌడ్, వలవల నాయుడు, వాటర్ వర్క్స్ అధికారులు, కాలనీ వాసులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

24 వనమూలికల మిశ్రమంతో 'దావా చాయ్'.. ఆల్విన్ కాలనీ ఫేస్-2లో ఘనంగా ప్రారంభం!

ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్..

నిర్వాహకులకు శుభాకాంక్షలు.......

ఆల్విన్ కాలనీ, అక్టోబర్ 6 (నిలువుటద్దం ప్రతినిధి): ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్-2 మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 'దావా చాయ్' షాప్ ప్రారంభోత్సవ వేడుక ఘనంగా జరిగింది. షాప్ నిర్వాహకులు ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'ధాతు ఆయుర్వేదం' ఫౌండర్ గుమ్మడి వెల్లి శ్రీనివాస్తో కలిసి దొడ్ల వెంకటేష్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి దావా చాయ్ షాప్‌ను ప్రారంభించారు. అనంతరం దావా చాయ్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానికంగా ప్రజలకు అందుబాటులోకి వచ్చిన ఈ చాయ్ షాప్ మంచి ఆదరణ పొందాలని ఆకాంక్షించారు.

24 వనమూలికల మిశ్రమంతో తయారీ

ప్రారంభోత్సవ సందర్భంగా దావా చాయ్ ప్రత్యేకతలను నిర్వాహకులు వివరించారు. 24 రకాల వనమూలికల మిశ్రమంతో ఈ దావా చాయ్‌ను తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఈ చాయ్‌ను ఆరోగ్యపరమైన ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించినట్లు పేర్కొన్నారు. వారి వివరాల ప్రకారం, దావా చాయ్ తీసుకోవడం వల్ల బ్లడ్ ప్యూరిఫికేషన్‌కు సహాయపడటంతో పాటు శరీరంలో రోగనిరోధక శక్తి పెంపొందించడానికి, మలబద్ధకం సమస్యను తగ్గించడానికి, అధిక బరువును నియంత్రించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ ఈ చాయ్‌ను తీసుకోవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు. అయితే ఆరోగ్య ప్రయోజనాలకు సంబంధించిన ఈ వివరాలు నిర్వాహకులు వెల్లడించినవేనని, ఏదైనా ఆరోగ్య సమస్య ఉన్నవారు వైద్యుల సలహా మేరకు ఆహార పదార్థాలను తీసుకోవడం మంచిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజు గౌడ్, కొండారెడ్డి, సిహెచ్ భాస్కర్, ఈశ్వర్ రెడ్డి, స్వరాజ్యం, శ్రీనివాస్, మహేష్, ఖలీమ్ తదితరులు పాల్గొని నూతనంగా ప్రారంభమైన దావా చాయ్ షాప్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

జంగా గౌడ్‌కు మహాత్మా గాంధీ నాయకత్వ పురస్కారం

సంగారెడ్డి, నిలువుటద్దం ప్రతినిధి: సామాజిక సేవా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు జంగా గౌడ్కు మహాత్మా గాంధీ నాయకత్వ పురస్కారం--2026 లభించింది. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందజేశారు. ఎద్దుమైలారం గ్రామం కంది మండలం సంగారెడ్డి జిల్లా ప్రాంతానికి చెందిన జంగా గౌడ్ సమాజ సేవలో చేసిన కృషి, అంకితభావాన్ని గుర్తిస్తూ ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు అద్దంకి రాజు గారు సమస్త నిర్వాహకులు పేర్కొన్నారు. అక్టోబర్ 5న హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో జంగా గౌడ్‌కు పురస్కారాన్ని అందజేశారు. సమాజానికి ఆయన చేస్తున్న సేవలు మహాత్మా గాంధీ ఆశయాలైన సత్యం, శాంతి, మానవ సేవకు ప్రతీకగా నిలుస్తున్నాయని నిర్వాహకులు కొనియాడారు. ప్రముఖుల సమక్షంలో సాహితీ వేదిక కార్యక్రమం హైదరాబాద్ పుడమి సాహితీ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న సాహితీ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు గారి పుత్రిక అయినటువంటి ఎమ్మెల్సీ సురభి వాణీదేవి ప్రత్యేక అతిథిగా హాజరు కావడం జరిగింది. కార్యక్రమానికి 'కళారత్న' డా. చిలుముల బాల్‌రెడ్డి, పుడమి సాహితీ వేదిక వ్యవస్థాపకులు, అధ్యక్షత వహించారు. గౌరవ అతిథులుగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రొయ్యూరు శేషసాయి, ఐఏపీఆర్ శాఖ అదనపు డైరెక్టర్ డి.ఎస్. జగన్, వరంగల్ ప్రెస్‌క్లబ్ మాజీ అధ్యక్షులు, మాజీ ఆకాశవాణి--దూరదర్శన్ జర్నలిస్ట్ పి.వి. నరసింహారావు గారి పుత్రుడు మదన్‌మోహన్ రావు గారు, తెలుగు భాషాభివృద్ధి సమితి అధ్యక్షులు డా. గుత్తం స్వామి పాల్గొన్నారు. సాహితీ, భాషా రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రముఖులు ఒకే వేదికపై పాల్గొననున్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి సాహితీ అభిమానులు, రచయితలు, కవులు పెద్ద సంఖ్యలో హాజరు కావడం జరిగింది.

చెట్ల పెంపకం తోనే ఆరోగ్యం

-సర్పంచ్ శ్రీహరి

హత్నూర నిలువుటద్దం, అక్టోబర్ 6: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరిత హారం నిర్వహణ లో ప్రతి ఒక్కరు భాగస్వాములై చెట్లు పెంచితేనే భవిష్యత్ తరాల ఆరోగ్యాలు బాగుంటాయని గుండ్లమాచునూర్ సర్పంచ్ శ్రీహరి అన్నారు. మంగళవారం గ్రామంలో నూతన సిసి రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీహరి మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు ఇరువైపులా నాటిన మొక్కలను గ్రామస్తులందరూ బాధ్యతగా కాపాడాలన్నారు. చెరువు కట్టపై సైతం బతుకమ్మ సంబరాల కోసం సిసి రోడ్డు వేయడంతో పాటు భారీ మొక్కలను నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శంకర్, వార్డు సభ్యులు భద్రేశ్, జగన్ యాదవ్, సంతోష బాబు, సంతోషా రమేష్, మల్లమ్మ మల్లేష్, లక్ష్మీ శ్రీనివాస్ , అంకిత ప్రభాకర్ గ్రామ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, నాయకులు శ్రీశైలం అశోక్, రామస్వామి తదితరులు తదితరులు పాల్గొన్నారు.

పేదల కలలకు పునాది

కైసర్ నగర్‌లో ఇందిరమ్మ టవర్స్‌కు శ్రీకారం

480 కుటుంబాలకు సొంతింటి భరోసా.. రూ. కోట్లతో 4 టవర్ల నిర్మాణానికి ఘనంగా శంకుస్థాపన

నాణ్యతతో.. వేగంగా పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లు అందించాలి: మంత్రి పొంగులేటి........

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 6 (నిలువుటద్దం ప్రతినిధి): పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా శ్రీకారం చుట్టారు. గాజులరామారం సర్కిల్ పరిధిలోని కైసర్ నగర్‌లో 480 ఫ్లాట్లతో నిర్మించనున్న నాలుగు ఇందిరమ్మ టవర్స్‌కు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రులకు డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఘన స్వాగతం పలికారు.

480 కుటుంబాలకు సొంతింటి భరోసా

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కైసర్ నగర్‌లో 480 పేద కుటుంబాలకు సొంత గృహాలు అందుబాటులోకి రానుండటం సంతోషకరమన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత సమయంలో పూర్తి చేసి, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మంత్రులు అర్హులైన లబ్ధిదారులకు ఇంటి పత్రాలను పంపిణీ చేశారు.

ఇందిరమ్మ టవర్స్‌తో పేదల ఇంటి కల సాకారం

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ టవర్స్ కార్యక్రమం అభినందనీయమన్నారు. కైసర్ నగర్‌లో నిర్మించనున్న నాలుగు టవర్ల ద్వారా 480 పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరనుండటం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. పేదల జీవితాల్లో సొంత ఇల్లు కొత్త భరోసాను, భద్రతను కల్పిస్తుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం త్వరితగతిన పూర్తై అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కల నెరవేరాలని ఆకాంక్షించారు. భారీగా పాల్గొన్న ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎండీ గౌతమ్, జిల్లా కలెక్టర్ మనోచౌదరి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు అజయ్, చరణ్ కౌశిక్, గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ ప్రోటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరి కిశోర్ రెడ్డి, జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నెం రాజు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, ఎన్ఎస్‌యూఐ, ఐఎన్‌టీయూసీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పేదల గుండెల్లో సొంతింటి ఆశలకు బలం చేకూర్చేలా.. కైసర్ నగర్‌లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి పడిన ఈ పునాది త్వరితగతిన పూర్తై, 480 కుటుంబాల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని స్థానికులు ఆకాంక్షించారు.

సీ-ఈసీ ఏకపక్ష నిర్ణయాలపై సుప్రీంకోర్టు సీరియస్

ఎన్నికల కమిషన్‌కు నోటీసులు.. నిర్ణయాలు చట్టబద్ధంగా, ఏకగ్రీవంగా లేదా మెజారిటీతోనే జరిగాయా?

ఎస్ ఐ ఆర్ , ఫారమ్-6 సవరణలపై పిటిషన్లు.. రికార్డులు పరిశీలించనున్న అత్యున్నత న్యాయస్థానం.......

న్యూఢిల్లీ, అక్టోబర్ 6 (నిలువుటద్దం): కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయాల తీరుపై దాఖలైన పిటిషన్లను విచారించిన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్నికల సంఘం కొన్ని నిర్ణయాలను ఇతర ఎన్నికల కమిషనర్ల ఆమోదం లేకుండా ఏకపక్షంగా తీసుకుందన్న ఆరోపణలపై అత్యున్నత న్యాయస్థానం ఎన్నికల సంఘం, కేంద్రం నుంచి సమాధానం కోరుతూ నోటీసులు జారీ చేసింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు ఈ వ్యవహారం విచారణకు వచ్చింది. ఎన్నికల సంఘం నిర్ణయాలు రాజ్యాంగం, సంబంధిత చట్ట నిబంధనలకు అనుగుణంగా సమిష్టిగా తీసుకున్నవేనా? లేక ప్రధాన ఎన్నికల కమిషనర్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారా? అనే అంశాలను కోర్టు పరిశీలించనుంది.

" సి ఈ సి ఒంటరిగా నిర్ణయం తీసుకోలేరు".. పిటిషనర్ల వాదన

పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ వాదనలు వినిపిస్తూ.. ఎన్నికల కమిషన్ బహుళ సభ్యుల రాజ్యాంగ సంస్థగా పనిచేస్తుందని, నిర్ణయాలు చట్టప్రకారం ఏకగ్రీవంగా లేదా మెజారిటీ నిర్ణయంతో ఉండాలని కోర్టు దృష్టికి తీసుకెళ్లినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి. ఇతర ఇద్దరు ఎన్నికల కమిషనర్లు ఎస్.ఎస్. సంధు, వివేక్ జోషి అభ్యంతరాలను పక్కన పెట్టి కొన్ని నిర్ణయాలు అమలు చేశారన్నది పిటిషనర్ల ప్రధాన ఆరోపణగా ఉంది. 2025 అక్టోబర్ నుంచి 2026 ఆగస్టు మధ్య తీసుకున్న పలు నిర్ణయాలపై కూడా అభ్యంతరాలు వ్యక్తమైనట్లు రిపోర్టులు వెల్లడించాయి.

SIR, ఫారమ్-6 సవరణలపై వివాదం

ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (గా×=) ప్రక్రియతో పాటు ఓటర్ల జాబితాలో పేర్ల చేర్పునకు ఉపయోగించే ఫారమ్-6లో చేసిన మార్పులు కూడా పిటిషన్లలో సవాలు చేయబడ్డాయి. ప్రత్యేకంగా SIR ప్రక్రియకు సంబంధించి తీసుకున్న నిర్ణయాలు ఎన్నికల సంఘం మొత్తం సభ్యుల సమిష్టి నిర్ణయాలేనా? అనే అంశంపై సుప్రీంకోర్టు స్పష్టత కోరుతోంది. ఫారమ్-6లో మార్పులను సుప్రీంకోర్టు స్వయంగా ఆమోదించలేదని విచారణ సందర్భంగా ధర్మాసనం పేర్కొన్నట్లు తాజా నివేదికలు తెలిపాయి.

చట్ట నిబంధనలు పాటించకపోతే నిర్ణయాలపై చర్యలు?

ఎన్నికల సంఘం నిర్ణయాలు చట్టానికి అనుగుణంగా లేకపోతే వాటి చెల్లుబాటును పరిశీలించే అధికారం కోర్టుకు ఉందని ధర్మాసనం విచారణ సందర్భంగా స్పష్టం చేసినట్లు నివేదికలు పేర్కొన్నాయి. అయితే ఈ దశలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించడం లేదా సస్పెండ్ చేయడం వంటి మధ్యంతర ఆదేశాలను సుప్రీంకోర్టు జారీ చేయలేదు. ముందుగా ఎన్నికల సంఘం, కేంద్రం వాదనలు మరియు సంబంధిత రికార్డులను పరిశీలించనుంది.

తదుపరి విచారణపై ఆసక్తి

ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగ సంస్థలో నిర్ణయాలు తీసుకునే విధానం, ప్రధాన ఎన్నికల కమిషనర్ అధికార పరిధి, ఇతర ఎన్నికల కమిషనర్ల పాత్ర వంటి కీలక అంశాలపై ఈ కేసు ప్రభావం చూపే అవకాశం ఉండటంతో తదుపరి విచారణపై రాజకీయ, న్యాయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం సుప్రీంకోర్టు ముందున్న ప్రధాన ప్రశ్న --- ఎన్నికల సంఘం నిర్ణయాలు చట్టప్రకారం సమిష్టిగా తీసుకున్నవేనా? లేక ఏకపక్షంగా తీసుకున్నవేనా? అన్నదే. దీనిపై ఈసీ, కేంద్రం సమాధానాలు సమర్పించిన తర్వాత కోర్టు తదుపరి నిర్ణయం తీసుకోనుంది.

నిలువుటద్దం దినపత్రికలో వచ్చిన "పాఠశాలలపై డీఈఓ నిఘా లోపం" వార్తా కథనానికి స్పందించిన

గోల్డెన్ టూలిప్స్ లోని సాంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్ ను సీజ్ చేసిన మండల విద్యాధికారి.......

నిలువుటద్దం అక్టోబర్ 6: శేరిలింగంపల్లి ప్రతినిధి: కొండాపూర్ గోల్డెన్ టూలిప్ లోని సాంస్కృతి ఇంటర్నేషనల్ పాఠశాలను జిల్లా డిఇఓ ఆదేశాల మేరకు మండల ఎంఈఓ వెంకటయ్య మంగళవారం ఇంటర్నేషనల్ స్కూల్ ను సీజ్ చేశారు. తెహల్కా పవర్ దినపత్రికలో వచ్చిన వార్త కథనానికి జిల్లా విద్యాధికారి స్పందించి గత కొన్ని సంవత్సరాలుగా కార్పొరేట్ పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా అవలంబిస్తున్న విధానాన్ని గుర్తించి విద్యాధికారులు స్పందించారు. పాఠశాల అనుమతులు. విద్యార్థుల తల్లిదండ్రుల వరుస ఫిర్యాదులు. పాఠశాల పై సుదీర్ఘ పోరాటం నేపథ్యంలో జిల్లా విద్యాధికారులు స్పందించి మండల ఎంఈఓ కు ఆదేశాలు జారీ చేయగా మంగళవారం పాఠశాలకు సీజ్ చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రైవేట్. కార్పొరేట్ పాఠశాలలకు ఇంటర్నేషనల్ స్కూల్ అనే పేరు ఉండకూడదని నిబంధనలు ఉన్న ఇలాంటి హై క్లాస్ పేరు పెట్టుకొని విద్యార్థులను నిలువు దోపిడికి గురి చేస్తున్నాయని భావించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎన్నో పాఠశాలలు ప్రభుత్వ అనుమతులు లేకుండా చలామణి అవుతున్నాయని ఇలాంటి పాఠశాలలపై పత్రికలలో వరుస కథనాలు వచ్చిన అధికారులు స్పందించడం లేకపోయింది. ఈ నేపథ్యంలో నిలువుటద్దం దినపత్రిక ప్రచురించిన వార్త కథనానికి విద్యాధికారులు స్పందించి సీజ్ చేశారు.

శేరిలింగంపల్లి 106 డివిజన్ పాపి రెడ్డి కాలనీలో ప్రైవేట్ పాఠశాలల జోరు...

పాపిరెడ్డి కాలనీలో గల్లీలలో ప్రైవేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా నెలకొల్పిన గతంలో మండల విద్యాధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని సర్వత్ర ఆరోపణలు వచ్చాయని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. కనీసం మండల విద్యాధికారి మాదాపూర్. హైటెక్ సిటీ. గచ్చిబౌలి. కొండాపూర్. మియాపూర్. చందానగర్. హైదర్ నగర్. ఆఫీస్ పెట్. డివిజన్లలో విద్యార్థుల దగ్గర అధికంగా ఫీజులు వసూలు చేసి యాజమాన్యం నిలువు దోపిడికి గురి చేస్తున్నాయి. వీటికి తోడుగా. నారాయణ. శ్రీ చైతన్య. కార్పొరేట్ పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర అధికంగా ఫీజులు వసూలు చేస్తున్న విషయం తెలిసిందే. నియోజకవర్గంలో ఎక్కువ శాతం ఇతర జిల్లాల నుండి కూలీ చేస్తూ పిల్లల భవిష్యత్తు కోసం ఫీజులు కడుతున్నారు. ఇదే పాఠశాల యాజమాన్యాలు వారి బ్రతుకుతెరువు వీటిపైనే ఆధారపడి నిలువు దోపిడీ చేస్తున్నారు. సమస్యల ఒడిలో తల్లడిల్లుతున్న విద్యార్థుల పరిస్థితి గమనించండి ప్రైవేట్ పాఠశాలల పనితీరుపై. ప్రభుత్వం స్పందించి ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా చలామణి అవుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి బంగారు భవిష్యత్తును కొనసాగించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయినా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలలో చదివితే బంగారు భవిష్యత్తు వస్తుందని భావించుకుంటున్నారు. దోచుకొనడం తెలియడం లేదని గుర్తించలేకపోతున్నారు. కొన్ని పాఠశాలలు కొంతమంది దగ్గర డొనేషన్ లో తీసుకొని నడుపుతున్నట్లు సమాచారం అందింది. ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు చరమగీతం పాడి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎమ్మెల్యే కార్పొరేటర్ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని నిబంధన రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయించింది అందరికీ తెలిసిందే. విద్యార్థుల తల్లిదండ్రులు తక్షణమే స్పందించాల్సిన అవసరం చాలా ఉంది.



కైసర్ నగర్‌లో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన

హైదరాబాద్,నిలువుటద్దం ప్రతినిధి: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ పరిధిలోని కైసర్ నగర్‌లో 480 ఫ్లాట్లతో నిర్మించనున్న 4 ఇందిరమ్మ టవర్స్‌కు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు గారు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గారు పాల్గొని మంత్రులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చేలా కైసర్ నగర్‌లో 480 కుటుంబాలకు గృహాలు అందుబాటులోకి రానుండటం సంతోషకరమన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని కోరారు... అనంతరం మంత్రులతో కలిసి ఇళ్ల లబ్ధిదారులకు ఇంటి పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ వీణ గౌతం గారు, జిల్లా కలెక్టర్ మనో చౌదరి గారు,కార్పొరేషన్ చైర్మన్లు అజయ్, చరణ్ కౌశిక్, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కోలన్ హనుమంత్ రెడ్డి, కూన శ్రీనివాస్ గౌడ్ గారు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ గుప్తాను తొలగించే వరకు ఉద్యమం ఆగదు

సిపిఐ.సిపిఎం నేతలు.....

నిలువుటద్దం అక్టోబర్ 6. శేరిలింగంపల్లి ప్రతినిధి: కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం బిజెపి చేతులలో కీలుబొమ్మగా మారిన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ గుప్తాను తక్షణమే ఆ పదవి నుంచి తొలగించి అతని అరెస్టు చేసే విచారణ చేపించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా సిపిఐ. సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు ముట్టడితో పాటు ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా సీనియర్ కార్యవర్గ సభ్యులు ఆర్ శీను. అధ్యక్షత వహించారు. ఆందోళనకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ సిపిఎం జిల్లా కార్యదర్శి బి పర్వతాలు. ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని అత్యున్నత ప్రజాస్వామ్యక సంస్థలైన ఎన్నికల కమిషన్ సిబిఐ ఈడి సుప్రీంకోర్టు మీడియా లాంటి వ్యవస్థలన్నీ నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత బస్సు పట్టాయని సంస్థల్లోకి చొరబడి మతోన్మాదాన్ని వారికి అనుకూలమైన విధానాన్ని అమలు చేసుకునే రకంగా అవలంబిస్తున్న తీరును వారు తీవ్రంగా ఖండించారు. ఎంతో ఉన్నతంగా ఉండాల్సిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ గుప్త. బిజెపి నరేంద్ర మోడీకి ఏజెంట్ల వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బిజెపికి మేలు చేసే రకంగా ఢిల్లీ పశ్చిమబెంగాల్ బీహార్ రాష్ట్రాల్లో అలాగే దేశవ్యాప్తంగా జ్ఞానేశ్వర్ కుమార్ చేసినటువంటి తతంగంతో బిజెపి గెలిచిందని ఆ రాష్ట్రాల ఎన్నికలు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అక్రమంగా దేశ పౌరుల 13 కోట్ల తొలగించిన ఓట్లను తిరిగి వెంటనే చేర్చాలని వివాదాలకు కారణమైన ఫామ్ సిక్స్ ను సవరించి ఎన్నికల కమిషన్ ను నియమించే నిబంధనలో కూడా మార్పులు తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఢిల్లీ నగరం అలాగే బాంబే పూణే ఇలా దేశంలోని అనేక నగరాలలో ఈ దేశంలోని జంజీ యువత విద్యార్థులు పెద్ద ఎత్తున వీధిలోకి వచ్చి ఈ అంశంపై తమ నెత్తురు ధారబోసి పోరాడుతూ ఉంటే కేంద్రంలోని రాక్షస ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా నేరపూరిత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు తీవ్రంగా విమర్శించారు. ఢిల్లీలో జరుగుతున్న ఆందోళన కవర్ చేయడానికి వెళ్ళిన మహిళా జర్నలిస్టుల పట్ల విద్యార్థినుల పట్ల ఢిల్లీ పోలీసుల అవలంబిస్తున్న తీరును వారు తీవ్రంగా ఖండించారు. జ్ఞానేశ్ కుమార్ ను పదవి నుంచి తొలగించి అరెస్టు చేసి విచారణ చేపట్టే వరకు ఈ ప్రజా ఉద్యమం ఆగదని ఫయాజ్ పర్వతాలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్ సిపిఎం జిల్లా నాయకురాలు గీత. సిపిఐ జిల్లా నాయకులు మారేడు శివశంకర్. తుమ్మల బీజ్జా శ్రీనివాసులు. శివుడు బండి లక్ష్మీపతి. కృష్ణాజి. టి. కిరణ్ కుమార్ వి. రవీందర్. పి పరశురాం. ఖుదబాద్దీన్ ప్రజానాట్యమండలి. జిల్లా అధ్యక్షులు టి మల్లేష్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ప్రేమ్ కుమార్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మధు గౌడ్. శివ కృష్ణ. ఎండి యూసుఫ్ కొత్త రామస్వామి. ప్రజానాట్యమండలి నాయకులు పర్వతాలు. రామకృష్ణ. రాధాకృష్ణ. రామయ్య. ఆంజనేయులు. తారా సింగ్. సైదులు. అశోక్. భీమ్రాజ్ శివరాం. కురుమయ్య. తదితరులు

రుద్రారంలో ఆధ్యాత్మిక విస్ఫోటనం..

శాకాంబరేశ్వరుడి గా సిద్ధి గణపతి

తనువు పులకరింపజేసి భక్తిని ప్రసాదించే సింధూరం గణపతి...

గణేష్ గడ్డపై ఉప్పొంగిన భక్తి తరంగాలు.. పతాక స్థాయికి చేరిన 10వ రోజు వార్షిక మహోత్సవాలు!

కార్యనిర్వహణాధికారిణి ఈవో లావణ్య గారి వ్యూహాత్మక పర్యవేక్షణ.. క్షేత్రస్థాయిలో అడుగడుగునా నిఘా!

పోటెత్తిన వేలాది భక్తజనానికి రక్షణ కవచంలా కమిటీ సేవలు..

నిరంతరాయంగా మహోన్నత అన్నదాన యజ్ఞం!

నిలువుటద్దం అక్టోబర్ 6 రంగారెడ్డి: రుద్రారం పుణ్యక్షేత్రం దివ్య ఆధ్యాత్మిక తేజస్సుతో మార్మోగిపోతోంది. శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలలో అత్యంత ప్రధాన ఘట్టమైన 10వ రోజున ఆలయ ప్రాంగణం భక్తజన ప్రవాహంతో జనసంద్రంగా మారింది. సూర్యోదయానికి ముందే తరలివచ్చిన వేలాది భక్తులు స్వామివారి దివ్య పరిక్రమణలో భాగంగా 108 ప్రదక్షిణలు నిర్వర్తించి తమ ప్రణామాలను సమర్పించారు. 11 రోజుల సంకల్ప ప్రదక్షిణలతో సకల విఘ్నాలు పటాపంచలై, అభీష్టాలు నెరవేరుతాయన్న దృఢ సంకల్పంతో శ్రద్ధాభక్తులతో బారులు తీరారు.

నేత్రపర్వంగా శ్రీ శాకాంబరేశ్వరుడి దివ్యాలంకారం: మహోత్సవాలలో భాగంగా సిద్ధి గణపతి స్వామివారు నేడు 'శ్రీ శాకాంబరేశ్వరుడి' అవతారంలో భక్తులకు సాక్షాత్కరించి పరవశింపజేశారు. వివిధ రకాల తాజా కూరగాయల శోభతో స్వామివారి మూలవిరాట్టును అత్యద్భుతంగా అలంకరించిన తీరు భక్తులను మంత్రముగ్ధులను చేసింది. సకల శుభదాయకుడైన స్వామివారి మంగళకర రూపాన్ని దర్శించుకున్న భక్తులు భక్తిపారవశ్యంలో మునిగితేలారు. ?ఈవో లావణ్య అపర చాణక్య నిర్వహణ -- క్షేత్రస్థాయిలో తిరుగులేని పాలనా దక్షత తీవ్రమైన రద్దీ ఉన్నప్పటికీ, ఎక్కడా చిన్నపాటి అవరోధం కూడా తలెత్తకుండా ఆలయ కార్యనిర్వహణాధికారిణి లావణ్య చేపట్టిన అధునాతన నిర్వహణ పద్ధతులు అందరినీ విస్మయపరిచాయి. ?ప్రత్యక్ష పర్యవేక్షణ: ఏసీ ఛాంబర్లకే పరిమితం కాకుండా స్వయంగా క్షేత్రస్థాయిలోనే ఉంటూ, ఎండ తీవ్రత తగలకుండా భారీ షామియానాలు, స్వచ్ఛమైన చల్లని తాగునీటి వ్యవస్థలను క్షణక్షణం పర్యవేక్షించారు. ?పకడ్బందీ బారికేడ్ల వ్యూహం: భక్తులు తోపులాటకు గురికాకుండా సమన్వయపూర్వక క్యూలైన్లను ఏర్పాటు చేసి, వేలాది మందికి శీఘ్రగతిన దివ్య దర్శనం లభించేలా అత్యుత్తమ ఏర్పాట్లు చేశారు.

రాజీలేని మహా అన్నదాన యజ్ఞం: స్వామివారి చెంతకు చేరిన ప్రతి ఒక్క భక్తుడికీ కడుపు నిండా సంతృప్తికరంగా నిరంతర అన్నప్రసాదం అందేలా ప్రత్యేక నిఘా ఉంచి కార్యాచరణను విజయవంతం చేశారు. ఆమె అంకితభావం, దృఢ సంకల్పంపై భక్తులు ప్రశంసల వర్షం కురిపించారు.

కమిటీ సభ్యుల అసాధారణ అంకితభావం -- భక్తుల జేజేలు:

ఈ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత ప్రతిష్ఠాత్మక స్థాయిలో సాగడంలో ఆలయ కమిటీ సభ్యుల నిర్వహణ చాతుర్యం తిరుగులేని శక్తిగా నిలిచింది. రద్దీ నియంత్రణ, భద్రత, పారిశుభ్రత, మహాపూజా నిర్వహణ వరకు కమిటీ ప్రతినిధులు ఒక సైన్యంలా పనిచేస్తూ ఆదర్శంగా నిలిచారు. కంటికి రెప్పలా భక్తులను కాపాడుతూ మహోన్నత ఏర్పాట్లను సమకూర్చిన ఈవో లావణ్య గారికి, కమిటీ సభ్యులకు భక్తులు చేతులెత్తి కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు తెలియజేశారు.

అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు -- హాజరైన ప్రముఖులు:

ఈ దివ్య పూజా మహోత్సవంలో ఈవో లావణ్యతో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, ప్రముఖులు పట్లోళ్ల లక్ష్మారెడ్డి, కె. సాయి గణేష్, ఎస్. సతీష్ కుమార్, ఎ. మురళి గౌడ్, ఎ. సంతోష్, ఎ. ప్రభు, టి. శివ రాములు,ఎ. రాజేష్ గౌడ్, ఎ. ముకుంద రెడ్డి, సి. నారాయణ రెడ్డి, డి. మహేష్, ఎ. కృష్ణ, ఆర్. శ్రీనివాస్,ఎం. భరత్ తదితరులు పాల్గొన్నారు. వేలాది భక్తుల 'గణపతి బప్పా మోరియా' జయజయధ్వానాలతో గణేష్ గడ్డ పుణ్యక్షేత్రం ప్రతిధ్వనించింది

Printed, Published and owned by Y. Ramadevi on behalf of NAGAPUBLICATIONS and printed of Koushik Printers, Vidya Nagar, Hyderabad
Published.... 3/5, MIG Flats, KPHB, Hyderabad 500072, Editor Y. Nagaraju, Ph. No. 9059548848 RNI:APTEL/2001/14027